విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు

చందానగర్: వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యపై కింద పేర్కొన్న నెంబర్లను సంప్రదించాలని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

- శ్రీనివాస్ రెడ్డి ఏఈ : 8712472702
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ : 872472711
- మోహన్ రావు లైన్ ఇన్‌స్పెక్టర్ : 9948122155 (అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, గంగారం ఏరియా, శ్రీరాం నగర్, బీహెచ్‌ఈఎల్ మెయిన్‌రోడ్డు ఏరియా, వేంకుంట, ఓల్డ్ బొంబాయి ఎక్స్ రోడ్డు, శ్రీదేవి థియేటర్ ఏరియా రోడ్డు, భిక్షపతి ఎన్‌క్లేవ్, జవహర్ కాలనీ రోడ్డు నెంబర్ 4,5,6, కైలాష్‌నగర్, ఎస్‌వీఎస్ ఇన్‌ఫ్రాకాన్ లిమిటెడ్)
- జీవన్ లైన్ ఇన్‌స్పెక్టర్ : 939387707 (భవానీపురం, అమీన్‌పూర్ రోడ్డు, వీకర్ సెక్షన్ కాలనీ, శంకర్‌నగర్, పద్మజ కాలనీ, గౌతమీనగర్)
- రమేష్ ఏఎల్‌ఎం : 9700905903 (పీజేఆర్ ఎన్‌క్లేవ్, కెఎస్ఆర్ ఎన్‌క్లేవ్, జనప్రియ టౌన్‌షిప్స్)
- వెంకటేష్ ఏఎల్‌ఎం : 9989185419 (శాంతినగర్, దీప్తిశ్రీనగర్, ఉషోదయ అపార్ట్‌మెంట్స్, సీబిఆర్ ఎస్టేట్స్, శాంతినగర్, ఆదర్శనగర్)
- రమేష్ ఆర్టిసన్ : 9177772323 (సురక్ష ఎన్‌క్లేవ్, రాజేందర్‌రెడ్డి నగర్, విద్యనగర్, సత్య ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ)
- కుమార్ ఆర్టిసన్ : 9553614407 (ఫ్రెండ్స్ కాలనీ, శిల్పా ఎన్‌క్లేవ్, వెస్ట్ మెట్రో అపార్ట్‌మెంట్స్)

హఫీజ్‌పేట్ సబ్ స్టేషన్ పరిధిలో..

చందానగర్: హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే కింద పేర్కొన్న నెంబర్లలో సంప్రదించాలని చందానగర్ ఏఈ దీప్తి ఓ ప్రకటనలో తెలిపారు.

- దీప్తి, చందానగర్ ఏఈ : 87124 69634
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ : 87124 69655
- లైన్ ఇన్‌స్పెక్టర్ 1 : 87124 69641 (మదీనాగూడ, వైశాలీనగర్, వినాయక్‌నగర్, ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, ఏపీజీఓ కాలనీ, సీఎం తోట, మైత్రీనగర్ ఫేజ్ -1,2, శిల్పా గార్డెన్స్, రామకృష్ణనగర్, ఆర్టీసీ కాలనీ)
- లైన్ ఇన్‌స్పెక్టర్ 2 : 87124 69647 (న్యూ హఫీజ్‌పేట్, మార్తాండనగర్, ప్రేమ్‌నగర్, బి-బ్లాక్, హనీఫ్ కాలనీ, గోపాల్‌రెడ్డి నగర్, గణేష్ టెంపుల్)

విద్యార్థులకు మెరుగైన వసతులు

జిన్నారం(పటాన్‌చెరు): పేద, మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గడ్డపోతారం పట్టణ పరిధిలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్స్ పరిశ్రమ సహకారంతో రూ. 25 లక్షల నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.

నాలా ఆక్రమణల కూల్చివేత



తారానగర్‌లో నాలా ఆక్రమణలను కూల్చివేస్తున్న దృశ్యం



అధికారులు, స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి: లింగంపల్లిలో హైడ్రా అధికారుల పర్యవేక్షణలో నాలాలపై వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. శుక్రవారం హైడ్రా అధికారులు లింగంపల్లి నుంచి చందానగర్ వరకు ఉన్న పెద్ద నాలాను పరిశీలించిన అధికారులు ఎక్కువ శాతం ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా బృందాలు ఆక్రమణలను కూల్చివేశాయి. తాత్కాలిక నిర్మాణాలు, ప్రహరీలు, బాత్‌రూమ్‌లను ఆక్రమించి నిర్మించినట్లు గుర్తించిన అధికారులు 20 అక్రమ కట్టడాలను జేసీబీల సహాయంతో కూల్చివేశారు. హైడ్రా సీఐ బాలగోపాల్, ఎస్ఎన్‌డీపీ ఏఈ నిఖిల్ పర్యవేక్షణలో కూల్చివేతలు కొనసాగాయి. కాగా స్థానికులు కూల్చివేతలను అడ్డుకోవడానికి యత్నించారు. స్థానికుల ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులతో మాట్లాడి ఇళ్లను కూల్చి ప్రజలను ఇబ్బందులు పెట్టరాదని సూచించారు. అంతేకాకుండా నాలాకు ఒక పక్కన ఆలయ భూములు ఉండడంతో వాటి వైపు నిర్మాణం చేసేలా చూడాలని ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బందులు పెట్టరాదని సూచించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జేసీబీల సహకారంతో 20 కట్టడాలను కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. లింగంపల్లిలో ఎస్ఎన్‌డీపీ కింద రూ.28 కోట్లతో నాలా విస్తరణ పనులను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న నాలాను ఆక్రమించిన వాటిని కూల్చివేసి విస్తరణ పనులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన జలమండలి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి డివిజన్‌లోని పాపిరెడ్డి నగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతుందన్నారు. కలుషిత నీటి సమస్యలు తీవ్ర మవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైప్‌లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే సీసీరోడ్ల నిర్మాణం చేపడుతామన్నారు. అనంతరం సురభికాలనీ ఎంపీపీఎస్ పాఠశాల లో పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. సర్కిల్ ఏఈ భాస్కర్, జలమండలి మేనేజర్ అభిషేక్‌రెడ్డి, పాపిరెడ్డికాలనీ అధ్యక్షుడు బద్దంకొండల్‌రెడ్డి, శ్రీకళ,రాంబాబు, పాండురంగారెడ్డి, సందయ్యనగర్ అధ్యక్షుడు బస్వరాజ్, లింగారెడ్డి, సురభి కాలనీ అధ్యక్షుడు శేఖర్, కొదండరామ్,కుమార్, కొండల్‌రెడ్డి, నయీమ్, అశ్రఫ్,నర్సింహ్మా పాల్గొన్నారు.



పాపిరెడ్డి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు

చైతన్య స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు

మియాపూర్: అల్లూరి సీతారామరాజు సేవలు దేశానికి చేసిన సేవలు దేశానికి చిరస్మణీయమని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి సీతారామరాజు ఎప్పటికి చైతన్య స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. గిరిజనుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఆయన చూపిన బాటలో యువత పయనించాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి సీతారారామరాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

అన్నపూర్ణా నమోస్తుతే..

- అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం
- గాజులు, కరెన్సీతో ప్రత్యేక అలంకరణ
- వైభవంగా ముగిసిన వారాహి నవరాత్రి ఉత్సవాలు



నానక్‌రాంగూడ అభయాంజనేయస్వామి ఆలయంలో..

రాయదుర్గం: వారాహి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి . తొమ్మిదవ రోజైన శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో అన్నపూర్ణాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారికి కరెన్సీ నోట్లు, గాజులు, మల్లె పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలోని గణపతి, కాశీవిశ్వేశ్వరస్వామి, షిర్డీసాయి బాబా, ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

- నానక్‌రాంగూడ ఔటర్‌రింగురోడ్డు సర్వీస్ రోడ్డులోని శ్రీరామ్‌నగర్‌లో వెలిసిన అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వెలిసిన వారాహి అమ్మవారికి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గాజుల మాలలతో ప్రత్యేకంగా అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు.



గచ్చిబౌలి శివసాయిక్షేత్రంలో..

ఆలయంలో ఉమా రామలింగేశ్వరస్వామి, రాధాకృష్ణులు, దక్షిణామూర్తి, దత్తాత్రేయస్వామి, సుబ్రహ్మణేశ్వర దేవసేన, నాగమ్మ అమ్మవారు, నవగ్రహ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు జక్కులయాదవరావు, రమేష్, దర్శకుడు శశాంక్, గోపాల్ రవీందర్, డాక్టర్‌శిరీష, భక్తులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

మియాపూర్: దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దామని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ ఎంఏనగర్ తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్‌లో కామ్రేడ్ వల్లెపు అనిత అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కొమురయ్యను ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎంసీపీఐయూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, కార్యదర్శివర్గ సభ్యులు జి.శివాని, నర్సింహ్మా, లలిత, అరుణ, ఇసాక్ పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

చందానగర్: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ చికిత్సకు మంజూరైన రూ.2.50 లక్షల చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా ఉంటుందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. వైద్య చికిత్సకు సహకారం అందించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆమె తెలియజేశారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని, దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డిని కోరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, మారేళ్ల శ్రీనివాస్, హరి కృష్ణ పాల్గొన్నారు.



బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ